


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఆగస్టు 26, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## ఎల్లలు దాటి.. జిల్లాలోకి పసిడి..!

- పసిడి అమ్మకాలతో కోట్లల్లో లావాదేవీలు
- గుట్టు చప్పుడు కాకుండా చేస్తున్న దొంగ బంగారం వ్యాపారం
- తీసుకున్న అడ్వాన్స్ డబ్బులతో గుట్టురట్టు
- జిల్లా వాసి కీలక సూత్రధారి..!

..2 లో

## ఎవరినీ వదిలిపెట్టం..
# కఠినంగా వ్యవహరిస్తాం

ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్, ఆగస్టు 25: కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య, బద్లాపూర్‌లో చిన్నారిపై అత్యాచారంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందించిన ప్రధాని మోదీ.. అటువంటి నేరాలకు పాల్పడే వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని జల్గావ్‌లో జరిగిన 'లఖపతి దీదీ' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మాట్లాడిన మోదీ.. నేరాలకు వివరాలు 2లో..





వార్త మిర్రర్

శ్రీకృష్ణ జన్మాష్టమి, బి కే యాదవ్ జయంతి వేడుక శుభాకాంక్షలు



## సామాన్యుల జోలికొస్తే ఊరుకోం..

పెద్దల అక్రమ కట్టడాలను కూల్చివేస్తే ఓకే

పేదల ఇళ్లను పడగొడితే చూస్తూ కూర్చోం

సమస్యలపై పక్కదారికే హైడ్రా: ఈటల

.. వివరాలు 2లో

## కబ్జాల నుంచి చెరువులకు
# విముక్తే లక్ష్యం

### ఆక్రమణల కూల్చివేతలు.. భగవద్గీత స్ఫూర్తితోనే..

- తాగునీటి జలాశయాల్లోకి వాటి మురుగుకాల్వలు
- అలా వదిలేస్తే ముఖ్యమంత్రిగా విఫలమైనట్టే కదా!
- హైదరాబాద్‌ను విపత్తుల నుంచి కాపాడేందుకే..
- ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే వ్యక్తులైనా వదలం
- కక్షసాధింపుల్లేవు.. రాజకీయాలకు సంబంధం లేదు
- ధర్మయుద్ధంలో ప్రజలు అండగా నిలవాలి: సీఎం
- హరేకృష్ణ టవర్స్ అనంత శేష స్థాపనలో రేవంత్




హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 : నగరంలోని అక్రమ కట్టడాల కూల్చివేతకు స్ఫూర్తి 'భగవద్గీత' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ధర్మాన్ని రక్షించేందుకు 'గీత'లో శ్రీకృష్ణుడు బోధించిన యుద్ధనీతి స్ఫూర్తితోనే ప్రజల జీవన విధానంలో, సంస్కృతిలో భాగమైన చెరువులను సంరక్షించే మహాయజ్ఞానికి తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు. "ప్రజా ప్రతినిధులు విధి నిర్వహణలో భాగంగా తెలియకుండా కొన్ని తప్పులు మిగతా 2 లో





# రేవంత్ సర్కార్
## మా ఎమ్మెల్యేలను వేధిస్తోంది

కాంగ్రెస్ కండువా కప్పుకోకుంటే కేసులా?

హైడ్రాతో రాజకీయం: హరీశ్

నా మెడికల్ కాలేజీని కూల్చేందుకు కుట్ర: పల్లా

"కాంగ్రెస్ కండువా కప్పుకోండి.. కాదు.. లేదంటే.. మీపై అక్రమ కేసులు పెడతాం.. మీ ఆస్తులు కూల్చేస్తాం.. మిమ్మల్ని టార్గెట్ చేస్తాం" అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వేధిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేలా కాంగ్రెస్ సర్కారు రాజకీయాలు చేస్తోందని, రాజకీయంగా ఎదుర్కొనలేకనే వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.

హైదరాబాద్, ఆగస్టు 25 : మొన్న పటాన్‌చెరు ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసు పెట్టి.. రూ.300 కోట్ల జరిమానా వేసి ఇబ్బందులకు గురిచేసి.. కాంగ్రెస్ కండువా కప్పారని, అ వెంటనే మైనింగ్ కేసు అటకెక్కించారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని మిగతా 2 లో



## పాత పద్ధతులు, పైరవీలు మర్చిపోండి..

ప్రభుత్వ లక్ష్యాల కోసం పని చేయండి

తప్పు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించం

సబ్‌రిజిస్ట్రార్లతో ఇష్టాగోష్ఠిలో పొంగులేటి

.. వివరాలు 2లో

## రాష్ట్రంపై అల్పపీడన ప్రభావం
### మరో ఐదు రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్, ఆగస్టు 25 : అల్పపీడనం ప్రభావంతో రానున్న ఐదురోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో అకడకడ భారీ వర్షాలు కురిసే మిగతా 2 లో



## భక్తజనసంద్రం యాదగిరిక్షేత్రం
### స్వామివారి నిత్య ఆదాయం రూ.48,47,250

యాదగిరిగుట్ట రూరల్, ఆగస్టు 25: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దర్శనార్థం ఆదివారం వచ్చిన భక్తులతో యాదగిరికొండ భక్తజన సంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో వాహనాల్లో తరలివచ్చారు. సుమారు 26వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా, ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో రద్దీగా కన్పించాయి. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలల వద్ద భక్తుల రద్దీ కొనసాగింది.

# 65 వేల దిగువకు సెన్సెక్స్




ముంబై: ఐటీ, టెక్, మెటల్ షేర్లలో అమ్మకాలు తలెత్తడంతో స్టాక్ సూచీలు రెండోరోజూ నష్టాలు చవిచూశాయి. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని ప్రతికూలతలూ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ ఉదయం 125 పాయింట్ల నష్టంతో 65,026 వద్ద మొదలైంది. ట్రేడింగ్‌లో 396 పాయింట్లు పతనమై 64,755 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు లభించడంతో కొంతమేర నష్టాలు భర్తీ చేసుకుంది. చివరికి 202 పాయింట్లు క్షీణించి 64,948 వద్ద స్థిరపడింది. నిఫ్టీ రోజంతా 19,254 – 19,365 శ్రేణిలో కదలాడింది. ఆఖరికి 55 పాయింట్ల నష్టపోయి 19,310 వద్ద నిలిచింది. ఎఫ్ఎంసీజీ, మెటల్, ప్రభుత్వరంగ రంగ బ్యాంకులు షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.267 ఈక్విటీ షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.339 కోట్ల షేర్లను కొన్నారు. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 374 పాయింట్లు, నిఫ్టీ 118 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

### మార్కెట్లో మరిన్ని సంగతులు

అమెరికాలో టెక్నాలజీ షేర్లకు ప్రాతినిధ్యం వహించే నాస్‌డాక్ సూచీ పతన ప్రభావం దేశీయ ఐటీ షేర్లపై పడింది. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో షేర్లు 2 నుంచి 1.50% పతనమయ్యాయి. ఆరంభ నష్టాలను భర్తీ చేసుకున్న అధిక వెయిటేజీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ఒకశాతం లాభపడి రూ. 2,557 వద్ద స్థిరపడింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు సోమవారం లిస్టింగ్ అవుతున్నట్లు కంపెనీ చేసిన ప్రకటనతో ఈ షేరుకు డిమాండ్ లభించింది. నష్టాల మార్కెట్లోనూ కాంకర్డ్ బయోటెక్ లిస్టింగ్ మెప్పించింది. ఇష్యూ ధర (రూ. 741) తో పోలిస్తే బీఎస్ఈలో 21% ప్రీమియంతో రూ.900 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్‌లో 33% దూసుకెళ్లి రూ.987 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరికి 27% లాభంతో రూ.942 వద్ద స్థిరపడింది. కంపెనీ విలువ రూ.9,853 కోట్లుగా నమోదైంది. 4 ప్రాంతీయ చానెల్స్ లాంచ్‌కు సమాచార, ప్రసార శాఖ ఆమోదం తెలపడంతో ఎన్‌డీటీవీ షేరు 2% లాభపడి రూ.225 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌లో 5% బలపడి రూ.232 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

## ఆల్ టైమ్ కనిష్టానికి రూపాయి.. ఈ పతనం ఎందాక?

దేశీయ కరెన్సీ రూపాయి అమెరికా డాలరు మారకంలో ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇటీవల బలహీనంగా ఉన్న రూపాయి డాలర్‌తో పోలిస్తే 83కి పడిపోయిన తరువాత మరింత పతనాన్ని నమోదు చేసింది. ఆగస్ట్ 17, గురువారం అక్టోబర్ నాటి రికార్డు కనిష్ట స్థాయి 83.29ని స్థాయికి దిగజారింది. అయితే శుక్రవారం ఆరంభంలో కొద్దిగా పుంజుకుని 83.11వద్ద కొనసాగుతోంది.మునుపటి ముగింపు 83.15 నుంచి 83.02 వద్ద ట్రేడింగ్ ఆరంభించింది. గురువారం 20 పైసలు క్షీణించి డాలర్‌తో కనిష్ట స్థాయి 83.15 వద్ద రికార్డు క్లోజింగ్‌ను నమోదు చేసింది.



### ఈ పతనం ఎందుకు

రూపాయిపై పలు అంశాలు ప్రభావం చూపుతున్నాయి. ముమ్ముందు ఆల్ టైమ్ కనిష్టానికి కొనసాగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలతోపాటు, డాలర్‌లో ఇటీవలి స్పైక్ మరియు ట్రెజరీ ఈల్డ్‌ల నేపథ్యంకూడా పనిచేస్తోంది. మరోవైపు చైనీస్ యువాన్ పతనం, ఎగుమతి పోటీతత్వంపై ఆందోళనల కారణంగా దేశీయ కరెన్సీనెగెటివ్‌గాఉందనిన మోతీలాల్ ఓస్వాల్‌లోని రీసెర్చ్ – కమోడిటీస్ & కరెన్సీల వైస్ ప్రెసిడెంట్ అమిత్ సజేజా అన్నారు. ఆగస్టు 11, 2023న విడుదల చేసిన డేటా ప్రకారం, జూన్ నెలలో భారతదేశపు IIP 3.7 శాతం పడిపోయింది, ఇది మేలో 5.2 శాతంగా ఉంది. అలాగే ఆహార ధరల సెగ కారణంగా జూలై రీటైల్ ఇన్‌ఫ్లేషన్ 7.44శాతం వద్ద భారీగా పెరిగింది. ( 23 కొత్త ఫీచర్లతో హ్యుందాయ్ వెన్యూ నైట్ ఎడిషన్, ధర ఎంతంటే?)

### చైనా యువాన్ క్షీణత

చైనా యువాన్ పతనం స్థానిక రూపాయిపై కూడా ప్రభావం చూపింది. యువాన్ ఈ వారం 0.6శాతం మరియు ఈ సంవత్సరం 5.3శాతం క్షీణించింది. దేశం యొక్క విస్తారమైన ఆస్తి రంగంలో పెరుగుతున్న రుణ సంక్షోభం , ఆర్థిక పునరుద్ధరణ గురించి ఆందోళనలు యువాన్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. తాజాగా దేశీయ అతిపెద్ద ప్రాపర్టీ డెవలపర్ ఎవర్ గ్రాండే దివాల ప్రకటించడం, యూఎస్‌లోని అస్తుల రక్షణనిమిత్తం అక్కడి కోర్టును ఆశ్రయించడంమరింత ఆందోళన రేకెత్తించింది. (సంక్షోభం: చైనా రియల్ ఎస్టేట్ దిగ్గజం ఎవర్‌గ్రాండే సంచలనం)


### చమురు సెగ

మరోవైపు ముడి చమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 0.07శాతం పెరిగి 84.18కి డాలర్ల వద్దకు చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ బ్యారెల్‌కు 0.26శాతం పెరిగి 80.60 డాలర్ల స్థాయికి చేరింది. చేరుకుంది. దేశీయంగా, భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు, సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గురువారం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నికర రూ.1,510.86 కోట్ల విలువైన భారతీయ షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (%ఙ××%లు) నికర రూ.313.97 కోట్ల షేర్లను విక్రయించారు.




## రూ.1,440 కోట్ల డీల్, వేదాంత చేతికి మీనాక్షి ఎనర్జీ

హైదరాబాద్, : విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఉన్న మీనాక్షి ఎనర్జీని రూ.1,440 కోట్లకు కొనుగోలు చేసేందుకు వేదాంత తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ నుంచి ఆమోదం పొందింది. రుణ భారంతో ఉన్న మీనాక్షి ఎనర్జీని విక్రయించడానికి పిలిచిన టెండర్లలో విజయవంతమైన బిడ్డర్‌గా వేదాంతను ఈ ఏడాది జనవరిలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో మీనాక్షి ఎనర్జీకి 1,000 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు ఉంది. ఈ పవర్ ప్లాంట్‌ను స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుగా నిర్వహించాలని వేదాంత యోచిస్తోంది. అలాగే వినియోగదారులతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకోనుంది. కొనుగోలు ప్రక్రియలో భాగంగా రుణదాతలకు ముందస్తుగా రూ.312 కోట్లను వేదాంత చెల్లించనుంది.



## హైదరాబాద్ మార్కెట్లో పెరిగిన ఇళ్ల సరఫరా

### ముఖ్య పట్టణాల్లో మిశ్రమ ధోరణి.. ప్రాప్‌ఈక్విటీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ: హైదరాబాద్ మార్కెట్లో అమ్ముడుపోని ఇళ్ల సంఖ్య ఈ ఏడాది ఏప్రిల్%--%జూన్ త్రైమాసికంలో 5 శాతం పెరిగి 99,989 యూనిట్లుగా ఉన్నాయి. దేశంలోని తొమ్మిది ముఖ్య పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు ఏప్రిల్%--%జూన్ కాలంలో 1,22,213 యూనిట్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో నూతన సరఫరా 1,10,468 యూనిట్లుగానే ఉంది. దీంతో మొత్తం మీద అమ్ముడుపోని ఇళ్ల నిల్వలు తగ్గినట్టు ప్రాప్‌ఈక్విటీ సంస్థ ఓ నివేదిక రూపంలో వెల్లడించింది. తొమ్మిది పట్టణాల్లో కలిపి అమ్ముడుపోని యూనిట్లు 2 శాతం తగ్గి 5,15,169 యూనిట్లుగా ఉన్నాయి. మార్చి త్రైమాసికం చివరికి వీటి సంఖ్య 5,26,914 యూనిట్లుగా ఉంది.

## సంక్షోభం: చైనా రియల్ ఎస్టేట్ దిగ్గజం ఎవర్‌గ్రాండే సంచలనం



చైనీస్ ప్రాపర్టీ దిగ్గజం ఎవర్‌గ్రాండే గ్రూప్ సంచనల విషయాన్ని ప్రకటించింది. ఇప్పటికే తీవ్ర సంక్షోభంలో ఉన్న చైనా రియల్టీ రంగాన్ని ప్రతిబింబిస్తూ దేశంలోని రెండో అతిపెద్ద ప్రాపర్టీ డెవలపర్ దివాలా తీసినట్టు ప్రకటించింది. ఈ మేరకున్యూయార్క్ కోర్టులో దివాలా కోసం దాఖలు చేసింది. చైనాలో అగ్రశ్రేణి [illegible]పెనీలు నిర్మాణాలను పూర్తి చేయడానికి డబ్బు కోసం కష్టపడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం మరింత ఆందోళన రేపింది.

ప్రపంచంలోనే అత్యధికంగా అప్పుల్లో కూరుకుపోయిన ప్రాపర్టీ డెవలపర్ ఎవర్‌గ్రాండే న్యూయార్క్ కోర్టులో చాప్టర్–15 కింద దివాలా రక్షణను దాఖలు చేసింది. వివిధ బ్యాంకులతో పలు మల్టీ మిలియన్ డాలర్ల రుణాల కోసం చర్చలు జరుపుతున్న నేపథ్యంలో అమెరికా తన ఆస్తులను రక్షించుకోవాలని ప్రయత్నిస్తోంది. ఎవర్‌గ్రాండే ప్రస్తుత అప్పులు విలువ 300 బిలియన్ డాలర్లకు పైమాటే. 2021లో కంపెనీల రుణాల చెల్లింపుల్లో డిఫాల్ట్ అయ్యింది. ఇది చైనా ఆర్థిక వ్యవస్థలో భారీ ఆస్తి సంక్షోభాన్ని రేకెత్తించింది. పెరుగుతున్న గృహాల ధరలను అదుపు చేసే ప్రయత్నంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికంగా రుణాలు తీసుకోవడంపై చైనా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిన తర్వాత సంస్థ డిఫాల్ట్ వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో 2022 మార్చి నుంచి కంపెనీ హాంకాంగ్–లిస్టెడ్ షేర్ల ట్రేడింగ్ నిలిచి పోయింది. అంతేకాదు గతరెండేళ్లలో కంపెనీ ఏకంగా 80 బిలియన్ డాలర్లు నష్ట పోయినట్లు ?స్వయంగాఎవర్‌గ్రాండే జూలైలో నివేదించిన సంగతి తెలిసిందే. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, ఎవర్‌గ్రాండే 280 కంటే ఎక్కువ నగరాల్లో 1,300 లకు పైగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను నిర్వహిస్తోంది.మరోవైపు చైనా ఆర్థిక వృద్ధి మందగమనంతో ఎగుమతులు కూడా క్షీణించాయి. చైనా యువత నిరుద్యోగం రేటు కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. డాలరు మారకంలో కరెన్సీ పతనమవుతోంది. దీంతో ఇటీవల ద్రవ్యోల్బణాన్ని కట్టి చేసే చర్యల్లో భాగంగా చైనా కేంద్ర బ్యాంకు అన[illegible]ంగా కీలక వడ్డీరేట్లను రికార్డు స్థాయికి తగ్గించడం ప్రపంచ దేశ[illegible] ఆర్థిక నిపుణులను ఆందోళనలో పడేసింది.



## ఫ్లిప్‌కార్ట్ ఫౌండర్

## కొత్త బిజినెస్.. సీఈవో కోసం అన్వేషణ!

ఈ–కామర్స్ వ్యాపారంలో అగ్రగామిగా దూసుకెళ్తోంది ఫ్లిప్‌కార్ట్. దాన్ని స్థాపించి విజయవంతంగా తీర్చిదిద్దిన బిన్నీ బన్సాల్ తాజాగా మరో ఈ–కామర్స్ బిజినెస్‌ను ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఇటీవలే ఫ్లిప్‌కార్ట్‌లో తన మిగిలిన వాటాను కూడా విక్రయించిన సంగతి తెలిసిందే. ఫ్లిప్‌కార్ట్ పూర్తిగా వాల్‌మార్ట్ యాజమాన్యంలోకి వెళ్లిపోయిన నేపథ్యంలో బిన్నీ బన్సాల్ ఈ–కామర్స్ మార్కెట్లో మరో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. భారతీయ, అంతర్జాతీయ ఈ–కామర్స్ సంస్థలకు డిజైన్, మర్చండైజ్, లేబర్ వంటి సహాయపడే వ్యాపారాన్ని స్థాపించాలని బన్సాల్ చూస్తున్నారు. ఇది స్టార్టప్ నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ కంపెనీగా పని చేస్తుంది. వాణిజ్య సంస్థలకు బ్యాకెండ్ కార్యకలాపాలతో సహాయం చేస్తుంది.

### సీఈవో కోసం అన్వేషణ

సమాచార వర్గాల ప్రకారం, బిన్నీ బన్సాల్ తన కొత్త వ్యాపారంలో కేవలం తన సొంత డబ్బును మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అయితే కంపెనీ రోజువారీ కార్యకలాపాలలో ఆయన నేరుగా పాల్గొనరు. వ్యాపారాన్ని పర్యవేక్షించడానికి సీఈవో కోసం అన్వేషిస్తున్నారు. వాల్‌మార్ట్ 2018లో 16 బిలియన్ డాలర్లకు ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేసింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌కు బిన్నీ బన్సాల్ దూరమయ్యారు. విక్రయ ఒప్పందంలో భాగమైన ఐదేళ్ల నాన్–కాంపిటేట్ నిబంధన గడువు ఈ సంవత్సరం ముగిసింది. ఫ్లిప్‌కార్ట్‌ను వీడిన తర్వాత బిన్నీ బన్సాల్ ఏంజెల్ ఇన్వెస్టర్‌గా చురుగ్గా ఉంటూ బహుళ వ్యాపారాలకు మద్దతు ఇస్తున్నారు. బన్సాల్ కొత్త వ్యాపారం స్వీయ–నిధులతో ఉంటుందని, బయటి నుంచి నిధులను స్వీకరించదని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా ఉన్న ఈ–కామర్స్ సంస్థలకు కీలకమైన సహాయాన్ని అందించే గ్లోబల్ కంపెనీగా తన కొత్త సంస్థను బిన్నీ బన్సాల్ తీర్చిదిద్దనున్నారు.



## టమాటా ధరలు మరింత తగ్గించిన కేంద్రం - మరింత చౌకగా..

గత కొన్ని రోజులకు ముందు టమాట ధరలు ఆకాశాన్నంటిన సంగతి తెలిసిందే. క్రమంగా ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ కేజీ రూ. 100 కంటే ఎక్కువ వద్ద లభిస్తున్నాయి. ఈ సమయంలో కేంద్రం టమాటాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. నివేదికల ప్రకారం.. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అండ్ నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 2023 ఆగస్టు 20 నుండి కిలో రూ. 40 రిటైల్ ధరకు టమోటాలు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదల సమయంలో కూడా కేంద్రం తక్కువ ధరలకే ప్రజలకు టమాటాలు అందించిన సందర్భాలు గతంలో కూడా చాలానే వెలుగులోకి వచ్చాయి. ఆగస్ట్ 15న ప్రభుత్వం టమాటా ధరలను రూ.50కి తగ్గించింది, తాజాగా ఈ ధరలను మరింత తగ్గిస్తూ ప్రకటించింది. ఇప్పటి వరకు కూడా కేంద్రం ఏకంగా 15 లక్షల కేజీల టమాటాలు విక్రయించినట్లు తెలుస్తోంది. విక్రయాలు ఢిల్లీలో మాత్రమే కాకుండా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, వారణాసి, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మొదలైన రాష్ట్రాల్లో కూడా జరిగినట్లు సమాచారం. కేవలం గత 15 రోజుల్లో ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకంగా 560 టన్నుల టమోటాలను విక్రయించింది.



## ‘ఎక్స్’లో మార్పులు.. యూజర్లకు భారీ షాక్!

ట్విటర్ (ఎక్స్) అధినేత ఎలాన్ మస్క్ యూజర్లకు షాకిచ్చారు. ఎక్స్ ప్లాట్ ఫామ్ నుంచి అకౌంట్లను బ్లాక్ చేసే ‘బ్లాక్’ ఆప్షన్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ‘టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ’ ఎక్స్ అకౌంట్ యూజర్ ‘బ్లాక్ అండ్ మ్యూట్’ ఈ రెండిటిలో మీరు దేనికి ప్రాధాన్యత ఇస్తారంటూ ప్రశ్నించిన సందర్భంగా ఎలాన్ మస్క్ పైవిధంగా స్పందించారు. బ్లాక్ ఆప్షన్ డిలీట్ చేస్తున్నట్లు తెలిపిన మస్క్.. యూజర్లు ఇతర అకౌంట్ల నుంచి ఏదైనా సమస్యలు తలెత్తితే మ్యూట్ అనే ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఇక తాము డిలీట్ చేసిన బ్లాక్ అనే ఫీచర్ వల్ల పెద్ద ఉపయోగం లేదనే అభిప్రాయాన్ని మస్క్ వ్యక్తం చేశారు. కానీ, ఎవరైతే మన అకౌంట్‌లను మ్యూట్ చేశారో వాళ్లు వారి ఎక్స్ అకౌంట్‌లో ఏ పోస్ట్‌లు పెడుతున్నారో, ఎన్ని కామెంట్స్, ట్వీట్‌లు, రీట్వీట్‌లు ఎవరు చేస్తున్నారో తెలుసుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ చేయొచ్చు. ఇలా డైరెక్ట్ మెసేజ్‌లు చేస్తే వాటిని బ్లాక్ చేసుకోవచ్చు. ఆ పోస్ట్‌లను తన స్నేహితులకు పంపుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ కూడా చేసే అవకాశం ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. మరోవైపు, సోషల్ మీడియాలో బ్లాక్ అనే ఆప్షన్ యూజర్ల భద్రత విషయంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఇప్పుడీ ఈ ఫీచర్‌ను తొలగించడంపై నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మస్క్ తీసుకున్న నిర్ణయం కారణంగా ఆన్‌లైన్‌లో వేధింపులు ఎక్కువయ్యే అవకాశం ఉందని ఎక్స్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.



## బీజేపీ కార్యకర్త కుటుంబనికి ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయపూర్ వార్తమిర్రర్ ప్రతినిధి ఆగస్టు 25:

సంస్థాన్ నారాయపూర్ మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఐతరాజు శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో బీజేపీ గ్రామ నాయకులు కార్యకర్తలు మృతిదేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించి వారి కుమారునికి బీజేపీ గ్రామశాఖ తరుపున 10000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది, ముందు ముందు ఏ ఆపద వొచ్చిన ఎల్లవేళలా మేము అండగా ఉంటాము, ఊర్లో ఎవరికీ ఏ ఆపద వొచ్చిన పార్టీలతో సంబంధం లేకుండా బీజేపీ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల నాయకులు గ్రామ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



అధ్యక్షుడు గంట్యాల ప్రవీణ్



ప్రధాన కార్యదర్శి మోర చైతన్య

## శ్రీ నవదుర్గ సేవ సమితి నూతన కార్యవర్గ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25

శ్రీ నవదుర్గ సేవ సమితి మార్కండేయ నగర్ రాయికల్ వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గంట్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మోర చైతన్య, ఉపాధ్యకులుగా జోపువర్ మాధవ్, శ్రీరాముల సాయికిరణ్, సంయుక్త కార్యదర్శులుగా బూర్ల గోపి, మానాల రాము, కోశాధికారి సంగ రాము , సంయుక్త కోశాధికారులుగా అంకం శ్రీకాంత్, అనుమల్ల సాయి, ప్రచార కార్యదర్శిలు బొమ్మకంటి నవీన్, ప్రచార సభ్యులుగా మ్యాకల భాను, భీమనాతి రాహుల్, గట్టు నవీన్ కుమార్, సూతహరి విజయ్, నరంశెట్టి మనోజ్, బూర్ల గణేష్, సుంటిగీకర్ భారత్, పేరుమల్ల శేఖర్ లను గౌరవ సలహా దారులగా ముంజ సుజీత్, గొల్లవత్తిని భారత్, గట్టు వినయ్, సాంబారు రంజిత్, రాచకొండ సురేష్, చిట్యాల భూమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.



## అల్లీపూర్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని ఎంపీపీ ఎస్ (గడికోట) పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు గోపికలుగా చిన్నికృష్ణునిగా వేషధారణ ధరించి నృత్యాలు చేస్తూ అలరించినారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుట్ట సత్యనారాయణ, ప్రణీత, రజని గ్రామస్తులు పొట్టవత్తిని నాగభూషణం, సిరిపురపు ఆనంద్, నామని గణేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు, ఆగస్టు 25, వార్త మిర్రర్,

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప సరస్సు, హరిత కార్టేజ్ లను సుందరికరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులనుసూచించారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఈ విజయ భాస్కర్, జెడ్పీ సి ఈ ఓ సంపత్ రావు, డి ఎం అండ్ హెచ్ అప్పయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ నాసిం చెరువులో అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న మున్సిపల్ కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్తా మిర్రర్,ఆగస్టు 25: దమ్మాయిగూడ నాసిన్ చెరువు బఫర్ జోన్ లో ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న స్మశాన వాటిక పనులను మున్సిపల్ కమిషనర్ నాగమణి అడ్డుకోకుండా పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని స్థానికుల విమర్శిస్తున్నారు.చెరువులు,బఫర్ జోన్,ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతూ స్వయం ప్రతిపత్తి తో హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రా ఏర్పాటైన తక్కువ సమయంలో సుమారు 45 ఎకరాలను స్వాధీనం చేసుకుంది.రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ నాసిన్చెరువు బఫర్ జోన్ లో జరుగుతున్న పనులను నామ్ కే వాస్తేగా అడ్డుకొని చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.కమిషనర్ పై తిరగబడితే ఏ ఒక్కరి పైన పోలీస్ కేసులు ఎందుకు పెట్టలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నాసిం చెరువు బఫర్ జోన్ లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు ఆర్డర్లో స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులు చేపడుతున్న నిర్మాణాన్ని అడ్డుకోకపోవడంలో అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నీటి పారుదల శాఖ,కీసర మండల తాసిల్దార్ స్మశాన వాటిక నిర్మాణాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని స్పష్టంగా రిపోర్టులు ఇచ్చిన కమిషనర్ ఏమీ పట్టించుకోకుండా వారం రోజులుగా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను అడ్డుకోకపోవడం ఆమెకే చెల్లిందని స్థానికులు విమర్శిస్తున్నారు.కాప్రా మండల పరిధిలోని సర్వే నంబర్ 144 లో దమ్మాయిగూడ స్మశాన వాటిక కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించగా అభివృద్ధి కోసం కూడా కోటి రూపాయల



నిధులను మంజూరు చేసింది. రెండెకరాల స్మశాన వాటిక స్థలాన్ని పక్కనపెట్టి చెరువు బఫర్ జోన్ లో సుమారు 10 గుంటల స్థలంలో నిర్మిస్తుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ కు లేదా అని స్థానికులు నిలదీస్తున్నారు. బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్న దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ పై తగిన చర్యలు తీసుకొని బఫర్ జోన్ లో ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న స్మశాన వాటికను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# యువత సామాజిక సేవలల్లో ముందుండాలి

### కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవకులకు అవార్డులు ప్రధానోత్సవం.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 25.కుల,మతాలతీతంగా యువత సామాజిక సేవలో ముందుండాలని అన్నం లావణ్య అనీల్ అన్నారు. ఆదివారం పట్టణంలో ని హాజీపూరా స్టార్ ఫంక్షన్ హాల్ లో కోరుట్ల సోషల్ సర్వీస్ "సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెస్ట్ సోషల్ వర్క్ అవార్డు 2024 "ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, మౌలానా కజి బలిక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎం ఫహీమ్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ నయీమ్, ఏ ఐ ఎం ఐ ఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎండీ రఫీ, బైతుల్ మాల్ పెద్దవారు, కోరుట్ల సీనియర్ పాత్రికుడు సలీం ఫారుఫీ, ఇలియాస్ ఖాన్, ఎండి చాంద్ పాషా,మిర్జా ముక్రం బైగ్ రిపోర్టర్ హజరై ఈ సమావేశంలో మాట్లాడుతూకరోనా విపత్కర పరిస్థితుల్లో కరోనాతో మృతి చెందిన శవాలకు అంతక్రియలు నిర్వహణ,రక్తదానం, అన్నదానం, పేదింటి ఆడపడుచుల పెండ్లిలకు చేయూత నందించడం తోపాటు పలు సామాజిక కార్యక్రమాలు చేసిన స్వచ్ఛంద సంస్థలకు, నిర్వాహకులకు, సభ్యులకు అవార్డు ప్రధానం చేశారు. ఈసందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనీల్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, వేదిక మీద వచ్చిన వంటి ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి అవార్డులతో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ఆమీర్ ఖాన్, షా ఖాన్ సన్మానించారు. అలాగే సామాజిక సేవలు చేసిన వారికి అవార్డులు ఇచ్చి.సన్మానించారు,ఎండీ రియాజ్, మిర్జా ముక్రం బైగ్,అల్ ఉమర్ సంక్షేమ సంఘం,బెండపల్లి సంక్షేమ సంఘం, ఎన్ సంక్షేమ సంఘం, పుప్పాల నాగరాజు, కట్టె శ్రీనివాస్, మహ్మద్ అమెర్హాఫీజ్ అబ్దుల్ అలీమ్, ఉదయే, మహమూద్ అలీ మెమోరియల్ ట్రస్ట్,కోరుట్ల ప్రెస్ క్లబ్,మైనారిటీ రిపోర్టర్స్ అసోసియేషన్, మహ్మద్ రహీం, అబూబకర్ సిద్ధిఖీ,మహ్మద్ బాబ్జానీ,అమనాథ్ సొసైటీ అక్సా యువకుడు,మహ్మద్ యాసీన్,మహ్మద్ హసన్ అలీ హ్యాండ్ వెల్ఫేర్ సహాయం, జమాత్ ఇ ఇస్లాం హింద్ మహ్మద్ ఫిర్దౌస్ ఎండీ మజీద్ (అబ్బుషాన్) మహ్మద్ మోయిన్, ఖిద్మాత్ యూత్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ, బిలాల్ పుర యూత్ వెల్ఫేర్



సొసైటీ, ఎతిహాద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ,ఎన్సార్ ఉల్ మసాకీన్ యూత్.సర్వీస్ సోషల్,లకు అవార్డు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం కోరుట్ల యువత బాసటగా నిలిచారని అన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో కోరుట్ల యువత ముందుండటం అభినందనీయమని అన్నారు. రక్తదానం వల్ల ఎందరో అభాగ్యుల ప్రాణాలను కాపాడిన సంతృప్తి ఉంటుందని, రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని శస్త్రచికిత్సలు, ఆపదలో ఉన్నవారికి ఉచితంగా అందజేసి ప్రాణాలపాయ స్థితిలో నుంచి కాపాడేందుకు ఎంతో దోహదపడే రక్తదానాన్ని కోసం అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.. తోటి వారి పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉంటే హింసకుతావుండదని, అన్ని మతాలు అదే చెప్తున్నాయని, సమాజంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజలు ఒకరి పట్ల ఒకరు సోదర భావంతో మెలగాలని అన్నారు. యువత సామాజిక సేవలో ముందుండి పేదలకు ఆదుకునే దిశలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వివిధ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## టైగర్ కుంగ్- ఫు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హయత్ నగర్ పరిసరాల్లో శిక్షణ తరగతులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 25 హయత్ నగర్ లో విద్యార్థిని విద్యార్థులు యువతి, యువకులు కుంగుపు, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ముందంజలో ఉన్నారు. చీఫ్ ఇన్స్పెక్టర్ కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ గత 18 సంవత్సరాలుగా హయత్ నగర్ పలు ప్రాంతాల్లో పాఠశాలల్లో విద్యార్థి విద్యార్థినీలకు యువతి యువకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ కరాటే శిక్షణ చురుకుదనం , బలం మరియు వేగాన్ని అభివృద్ధి చేస్తుంది వేగవంతమైన, సమర్థవంతమైన పద్ధతులను అనుమతిస్తుంది అదే సమయంలో కండరాల స్థాయి మరియు ఓర్పును కూడా మెరుగుపరుస్తుంది రెండు చేతులు కాళ్లు మరియు ఎడమ కుడి వైపుల సమానంగా పనిచేయడం ఇది మానసిక మరియు శారీరక సమన్వయంతో పాటు వైశ్యతను అభివృద్ధి చేస్తుంది అన్నారు. కరాటే తో నైపుణ్యాన్ని అభ్యసించడం మెరుగుపరచడం విజయం సాధించడం స్వీయ ఇమేజ్ ని మెరుగుపరుస్తుంది అన్నారు, కరాటే నేర్చుకోవడం వల్ల అన్ని రంగాలలో విజయం సాధించగలరని విశ్వాసాన్ని ఇస్తుంది అన్నారు, సమాజంలో చిన్నారులకు మరియు అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం పడుతుంది అని అన్నారు,శరీర, ధృడత్వం,మంచి మేధస్సు గుండె ధైర్యం మనపైన ఎవరైనా దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవచ్చును,మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ ,ఆత్మ రక్షణ వినాదంతో మా యొక్క శిక్షణ తరగతులలో ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు పంచెస్, కీక్స్ బ్లాక్స్ మరియు స్పరింగ్,సెల్ఫ్ డిఫెన్స్ కర్ర సాము నాంచాక్ ,డబుల్ నాన్ చాక్ కత్తి సాము జిమ్నాస్టిక్ వంటి వివిధ రకాల విద్యలు నేర్పిస్తున్నామని అన్నారు మునుకుంట్ల శివ గౌడ్ మా అకాడమీ, రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ మా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "రాష్ట్రస్థాయి "జాతీయస్థాయి ఎందరో మంది విద్యార్థులు గోల్డ్ సిల్వర్ "బ్రౌన్స్ మెడలు సాధించడం జరిగిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి హయత్ నగర్ లో కుంగ్ -ఫు శిక్షణ తరగతులు,భాగ్యలత, శాంతినగర్ లో రోడ్ నెంబర్ 1/4 ప్రతి ఆది వారం, మంగళవారం



మరియు శుక్రవారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి 7 గంటల వరకు సాయంత్రం సోమవారం,బుధవారం మరియు శుక్రవారం 5గంటల నుంచి 7గంటల వరకు, మరియు హయత్ నగర్ బొమ్మల గుడి దగ్గర బచపాన్ స్కూల్ గ్రౌండ్ ఉదయం మంగళవారం, గురువారం మరియు శనివారం, సామానగర్ సిద్ధి వినాయక కాలనీ కామినేటి హాల్లో ప్రతిరోజు ఉదయం,మరియు ఇంజాపూర్ రోడ్ లో కట్ట మైసమ్మ టెంపుల్ ఎదురుగా తిరుమల హౌసింగ్ కాలనీ ప్రతిరోజు సాయంత్రం వివిధ ప్రాంతాల్లో క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మంచి ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మ రక్షణ కొరకై యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు..చీఫ్ ఇన్స్పెక్టర్ కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ను సంప్రదించాలని తెలిపారు సెల్ 9948630690

## ఒబిసి సదస్సుకు వెళ్లిన మిర్యాలగూడ న్యాయవాదులు



మిర్యాలగూడ , ఆగస్టు 25:-( వార్త మిర్రర్) ఒబిసి న్యాయవాదుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 25న హైదరాబాద్ లో జరిగే సదస్సుకు మిర్యాలగూడ ఓబిసి న్యాయవాదులు వెల్లారు. వెళ్లిన వారిలో న్యాయవాదులు లింగంపల్లి శ్రీనివాసు, కంచు కోముల శీను, కరణం లింగయ్య, శ్రీధర్ గౌడ్, పూసపాటి పరమేష్, వాకిటి శ్రీనివాసు, మక్తల రాములు, పులి శ్రీరాములు, రెడ్డిపల్లి సైదులు, మహంకళి రాజేష్, జంగిలి ఎల్లయ్య, సాయికుమార్ యాదవ్, మోదాల మల్లేష్ యాదవ్, బట్టు వెంకట్, వీ.డి దుర్గాప్రసాద్, వలసాని నాగరాజు, దారం లక్ష్మణ్ యాదవ్, ఖమ్మంపాటి రామకృష్ణ, భూక్య రమేష్ లున్నారు.



## సూరంపల్లి వారి రిసెప్షన్ లో పాల్గొని నవ్య- రవి సాగర్ నూతన వధూవరులను ఆశీర్వదించిన సూరంపల్లి హరిదాస్- నందీశ్వరి ల బంధుమిత్రగణం

ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 25

వనపర్తి జిల్లా పానగల్ మండలం మహ్మదాపురం గ్రామంలో వరుని నివాసంలో అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ రిసెప్షన్ కార్యక్రమంలో సూరంపల్లి హరిదాస్ -నందీశ్వరి ల బంధుమిత్రులు పాల్గొని నవ్య -రవి సాగర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి మాజీ పి పి అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్, మొగిలి జంగయ్య సాగర్, మొగిలి లక్ష్మణ్ సాగర్ ,కల్లెట్ల నర్సింగ్ సాగర్, గంట శివకుమార్ సాగర్, గంట సాయి సాగర్, మురళి సాగర్ ,గణేష్ బెల్లి రమేష్, ఈశ్వర్ జంగయ్య గంగల గణేష్ ,ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## బీపీ మండల్ జయంతిని అధికారికంగానిర్వహించాలి

### -బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ

మందమర్రి ఆగస్ట్ 25: వార్త మిర్రర్ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర్ ప్రసాద్ మండల్(బిపి మండల్) జయంతి,వర్ధంతి లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినాలుగా ప్రకటించి, అధికారికంగా నిర్వహించాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం బీపీ మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని, పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అందుగులపేట బస్ స్టాప్ వద్ద బీపీ మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీసీలకు విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్ల కల్పనలో బీపీ మండల్ ప్రధాన పాత్ర పోషించిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలో యాదవ జమీందారీ కుటుంబంలో జన్మించిన ఆయన, దేశ పార్లమెంట్ సభ్యునిగా, సంఘసంస్కర్తగా, ఓబీసీ కమిషన్, మండల్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించారని తెలిపారు. ఇప్పటికైనా పార్లమెంటులో బీపీ మండల్ కమిషన్ నివేదికను పూర్తిస్థాయిలో అమలు చేసి, బిసి లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ కుల గణన నిర్వహించి, ప్రస్తుతం అమలు చేస్తున్న విద్య ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక రమేష్, వడ్నాల కొమురయ్య, చేగుంట సత్యనారాయణ, శేషయ్య, సమ్మయ్య, ఏనుగుల మహేష్, రమేష్ లు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరికి ఆర్థిక సాయం అందించిన భూక్యా .జంపన్న

మంగపేట, ఆగస్టు 25 వార్త మిర్రర్,

మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన విలేకర్ బోడ ప్రవీణ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని అనుచరుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్యా .జంపన్న విలేకర్ బోడ ప్రవీణ్ కు ఆర్థిక సాయం అందించి, ప్రజల కష్టాల్లో ఎల్లప్పుడు తోడుంటామని , సమాజం కోసం సేవ చేసే విలేకరులను కాపాడుకుంటామని భూక్యా జంపన్న అన్నారు.. తదుపరి చుట్టుపక్కల గ్రామాలు తిమ్మంపేట , కొత్తమల్లూరు , రాజు పేట పలు గ్రామాలు పరియటనా చేశారు యోగక్షేమాలు గురించి తెలుసుకుంటూ రోగాల బారిన పడిటిన ప్రజలకు కలిసి మనోధైర్యాన్ని కల్పిస్తూ పరామర్శించారు, ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటూ వాళ్ళ కష్టాలలో భరోసాగా నిలబడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎంపెల్లి రాజు ,మహమ్మద్ పాషా ,విక్రమ్ యాదవ్ ,రమేష్,పుర్రి స్వరూప జై భీమ్ రామ్మోహన్, తులసి రాకేష్ ,తిమ్మంపేట సోషల్ మీడియా ఇంచార్జి పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.. ?

## హైడ్రా వెనక ఎలాంటి రాజకీయ కుట్ర లేదు

### -అందరి నోట శభాష్ అనిపించుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్



శంకర్‌పల్లి: ఆగస్టు 25: (వార్త మిర్రర్): హైడ్రా వెనక ఎలాంటి రాజకీయ కుట్ర లేదని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ హైడ్రా కు చైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఉండడం తెలంగాణ రాష్ట్రం మేలుకోసమే అని తెలిపారు. ప్రభుత్వ భూముల రక్షణ పేరిట మొదలైన హైడ్రా చేసే పనులు మంచివే అన్నారు. హైదరాబాదులో చెరువులను చెరబట్టిన వాళ్ల నుంచి వాటిని హైడ్రా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి చేస్తుందని వెల్లడించారు. చెరువులను ఆక్రమించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి వదలరని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి ఉన్నా సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గరని తెలిపారు. అక్రమ నిర్మాణాలన్నింటిని హైడ్రా కూల్చి వేస్తుందని ఆమె తెలియజేశారు. చెరువు పరిధిలో ఉన్న కట్టడాలను కూల్చేసి సీఎం రేవంత్ రెడ్డి, రంగనాథ్ అందరి నోట శభాష్ అనిపించుకుంటున్నారని జ్యోతి భీమ్ భరత్ తెలియజేశారు.అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండొచ్చు. ప్రభుత్వంలోనూ ఉండొచ్చు. అక్రమ నిర్మాణాలు ఎవరు చేసినా హైడ్రా కూల్చి వేస్తుందని, చెరువులు మన జీవనాధారం, సంస్కృతి. వాటిని కాపాడటం ఎంతో కీలకం. భవిష్యత్ తరాలకు వాటిని అందించాలి' అని సీఎం ఆకాంక్షించారని తెలిపారు. చెరువుల కోసం ఎంతటి వారైనా సరే వారి భరతం పడతారని సీఎం స్పష్టం చేశారని జ్యోతి బీమ్ భరత్ తెలిపారు.



## కరాటే లో పతకాలు సాధించిన రాయికల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 25

కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్ లో స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, కనుక ప్రవీణ్ ల వద్ద శిక్షణ పొందిన 11మంది విద్యార్థులు పతకాలు సాధించారు. ముక్కెర శ్రీచందన, గంగాధరి హన్సీత్, కండ్లపల్లి శశాంక్ చందోలి ప్రణీత, పెరుమండ్ల విహారిలు బంగారు పతకాలు, వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య, పెరుమండ్ల విశ్వశ్రీలు వెండి పతకాలు, ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు రజత పతకాలు సాధించగా వీరిని పలువురు అభినందించారు. హరిక్రిష్ణ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహిళలు రాణించాలి జగిత్యాల జిల్లా అధ్యక్షులు లింబాద్రి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 25 ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు లింబాద్రి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన ప్రమాణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లింబాద్రి మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సంఘ పటిష్టత కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రమాదేవి. కౌన్సిలర్ అనురాధ. రాయికల్ పట్టణ అధ్యక్షులు కూరగాయల రవి. మండల అధ్యక్షులు గంపా ఆనందం. మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు మైలా రపు రాంబాబు, రాష్ట్ర నాయకులు కటకం రాజేశ్, పట్టణ ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు జిల్లాల లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారి అయిత మాధవి తోపాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగ దర్శనం

### అష్ట దరిద్రాలను పోగొట్టే మరకత లింగం

### ఈ గుడి ఎక్కడ ఉందో తెలుసా?



శంకర్‌పల్లి: ఆగస్టు 25: (వార్త మిర్రర్): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం ఉంది. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు పోతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. భక్తులను అనుగ్రహించడానికి పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిశాడు. ఈ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లి ప్రత్యేకమైంది. ఇక్కడ వైద్యనాథేశ్వరుడిగా కొలువుదీరి ఆయురారోగ్యాలను అనుగ్రహిస్తున్నాడు శివుడు. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రం కలిగిన మరకత శివలింగం చందిప్ప గ్రామంలో ఉంది. చందిప్ప మరకత సోమప్ప విశేషాలెన్నో. ఆలయ ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి మాటల్లోశివలింగం, పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం ఇలా వివిధ రూపాల్లో దర్శనమిస్తుంది. అందులోనూ మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో మెరిసిపోతూ ఉంటుంది. అరుదైన ఆ మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉందీ క్షేత్రం. క్రీస్తు శకం 1076–1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించాడని శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1101 సంవత్సరం కార్తిక శుద్ధ పంచమి గురువారం నాడు ప్రతిష్ఠ ఉత్సవం జరిగిందని అదే శాసనంలో స్పష్టంగా లిఖించారు. దాదాపు 920 ఏండ్ల చరిత్ర ఉన్న ఈ పురాతన శివాలయం కాలపరీక్షకులోనై శిథిలమైపోయింది. పదిహేనేండ్ల కిందట కొందరు భక్తులు పూనుకొని పునరుద్ధరించారు. నూతన గర్భాలయాన్ని నిర్మించారు.ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి మాటల్లోఆరోగ్య పదాతపర్లిలోని వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి చాలా పోలికలు ఉన్నాయని చెబుతారు పండితులు. చందిప్ప శివయ్యను పూజిస్తే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. అసలే శివుడు అభిషేక ప్రియుడు. ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ మరకత లింగాన్ని అర్చిస్తే సకల కోరికలూ నెరవేరుతాయని విశ్వాసం. పౌర్ణమినాడు లింగాభిషేకం చేసిన జలాలతో స్నానం చేసిన వారికి వైకుంఠప్రాప్తి తథ్యమని చెబుతారు. అంతేకాదు బ్రాహ్మీ ముహూర్తంలో.. అభిషేకిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందని స్థానిక ఐతిహ్యం. భైరవం..



క్షేత్రపాలం: ఆలయ గౌరవ చైర్మన్ సదానందం గౌడ్ ఈ ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన కాలభైరవుడు ఆవరణను వెయ్యి కండ్లతో రక్షిస్తూ ఉంటాడని చెబుతారు. ఆదివారం కాలభైరవుడిని పూజిస్తే సమస్త గ్రహదోషాలూ తొలగిపోతాయని స్థల పురాణం చెబుతోంది. అంతేకాదు శివుడి కుమారుడైన సుబ్రహ్మణ్య స్వామి ఇక్కడ నాగుపాము రూపంలో సంచరిస్తూ ఉంటాడని ప్రతీతి. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ ఆలయం కొన్నేండ్ల కిందటి వరకూ నిరాదరణకు గురైంది. పండుగలప్పుడు తప్ప భక్తులు వచ్చేవారు కాదు. 2007లో శివరాత్రి సందర్భంగా ఒక భక్తుడు ఆలయంలో అభిషేకం చేశాడు. అప్పుడు శివలింగంపై ప్రసరించిన సూర్యకిరణాలు పరావర్తనం చెందడంతో దానిని మరకత లింగంగా గుర్తించాడు. తర్వాత చందిప్ప చరిత్ర తెలుసుకొని భక్తుల సహకారంతో ఆలయాన్ని పునరుద్ధరించాడు. శ్రావణం, కార్తిక మాసాలలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి. శివరాత్రి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. హైదరాబాద్ చుట్టుపక్కల వాసులు వారాంతంలో వెళ్లిరావడానికి అనువైన క్షేత్రమిది. మానసిక ఒత్తిళ్లతో కూడిన జీవితంలో ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన మనోబలాన్ని ప్రసాదిస్తుంది.దేవుడి మాన్యాలు చందిప్ప ఆలయానికి విక్రమాదిత్యుడి కాలంలోనే వందలాది ఎకరాలు మాన్యాలుగా సమర్పించినట్టు ఇక్కడి శాసనం తెలియజేస్తున్నది. ఆలయ నిర్వహణ, విశేష పూజలు, శివరాత్రి వంటి ఉత్సవాల నిర్వహణకు దాదాపు 254 ఎకరాలు కేటాయించినట్లు అందులో ఉన్నది. ఆలయానికి పశ్చిమ దిశలో 153 ఎకరాలు, తూర్పు దిశలో 2.20 ఎకరాలు, వరి పంట, పూలతోట కోసమని 54 ఎకరాలు, ఆలయ అర్చకులకు, నిత్యాన్నదానం కోసం మరిన్ని ఎకరాలు.. ఇలా అపారమైన మాన్యాలు ఉన్నాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయానికి ఎలా వెళ్లాలి? చందిప్ప క్షేత్రం హైదరాబాద్ నగరం నుండి 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మెహదీపట్నం, పటాన్ చెరు నుండి శంకర్‌పల్లి వరకు బస్సులో వెళ్లాలి. సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్ ల నుండి శంకర్‌పల్లి వరకు రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి చందిప్ప ఆలయానికి ఆటోలు ఉంటాయి.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి లిఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , ఆగస్టు 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో ఆదివారం చక్ర టీవీ ఎం.డి కొండ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రైవేట్ హాస్పటల్స్ సహకారం తో వీర్లపాలెం ఆరోగ్య భరోసా కొరకు ఉచిత ఓపి హెల్త్ కార్డు ను పంపిణీ చేశారు. మాక్స్ కేర్ హాస్పిటల్ సహకారంతో మిర్యాలగూడ ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాలతో గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యాల భారిన పడుతున్న నేపథ్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మేగా వైద్య ఆరోగ్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్ష్మణ్ గౌడ్ ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ చేయించడం, శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ సీనియర్ నాయకులు నాగు నాయక్ , నరసింహ రెడ్డి,పీ బాలు,న్ నాగా,పీ శ్రీను ,నాగు నాయక్ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విద్యార్థి ఉద్యమ కారులను గుర్తించాలి.... ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 25.... విద్యార్థి ఉద్యమ కారులను గుర్తించి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని పలువురు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ కారులు ప్రభుత్వాన్ని ముక్త కఠంతో కోరారు. ఆదివారం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ లో కాంగ్రెస్ విద్యార్థి ఉద్యమ కారుల సదస్సు భట్టు శ్రీహరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు వక్తలుగా డా. పిడమర్తి రవి, లోకేష్ యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, దుర్గం భాస్కర్, కోట శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కృష్ణకాంత్, కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న, మందాల భాస్కర్, మానవతారాయ్, బొమ్మ హనుమంత్ రావు, వరంగల్ రవి, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ సతీష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఓయూ నుంచి ఎంతో మంది విద్యార్థినేతలు ఉన్నారని వారిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సదస్సులో ఏకగ్రీవంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి మండలికి జాబ్ కేలండర్ ను ప్రకటించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా రైతు రుణమాఫి రూ.2లక్షలు చేయడాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. త్వరలో విద్యార్థి ఉద్యమ కారుల బృందం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులను కలువనున్నట్లు చెప్పారు. ఓయూ వైద్యమకారులకు 10కార్పోరేషన్ చైర్మలు, 2ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుడు, జిల్లా చైర్మన్లు, కమిషన్ మెంబర్లుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమ కారులకు కేటాయించే 250 గజాల ఇంటి స్థలం ఒ.యూ ఉద్యమకారులకు హైదరాబాద్ లో కెటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా పోలోజు శ్రీలత



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి విద్యానగర్ లో రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా పోలోజు శ్రీలతను ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులుగా చోల్లేటి పద్మజ, గుత్తికొండ ఉషారాణి, ఎర్ర గొల్ల అరుణ, వినుకొండ సరిత, బైరు ఝాన్సీ, సంగెం ప్రశాంతి, బొజ్జ రజని, దంతూరి రాజశ్రీ, ఎలవర్తి నవ్య శ్రీ, పుట్ట రమణ, బొమ్మ రమ్య, దాసోజు సంధ్య, కాలుముల ఈశ్వరి ఎన్నికయ్యారు. కాలనీ ప్రజల, భక్తుల సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు తీర్మానించారు.





## మంత్ర తంత్రాలతో తండాలో జరుగుతున్న ఘటనలపై కురియ తండాను సందర్శించిన జెవివి, పౌర ప్రజా సంఘాలు

### ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించాలి

మిర్యాలగూడ ఆగస్టు 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కురియ తండా గ్రామంలో గత మూడు నెలలుగా గుడిసెలు గడ్డివాములు దగ్ధమవుతున్నాయని, దేనికి మంత్ర తంత్రాలు కారణమని ప్రజలు భావిస్తున్నారని తెలిసి ఆదివారం జనవిజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనావత్ సూర్య, ఉప సర్పంచ్ ధనావత్ థావు మాట్లాడుతూ గ్రామంలో మధ్యాహ్న సమయంలో ధనావత్ నంధ్యా, సోమ్లా గుడిసెలు, ధనావత్ విజయేందర్ 500 కట్టల గడ్డివాము కాలిపోయిందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజు, కోల శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మంత్ర తంత్రాలను నమ్మి ఆర్థికంగా, మానసికంగా నష్టపోకూడదని శాస్త్రీయంగా ఆలోచించి తగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జె కొండల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలో త్వరలో మూఢనమ్మకాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ధనావత్ బలరాం, మహేష్, హరి, వాల్య, తేజ, బబ్రు పాల్గొన్నారు.

## కుల జనగణన చేపట్టడానికి ప్రభుత్వం సుముఖత చూపకపోవడం విచారకరం.

### -మా లెక్కలు మేమే తేలుస్తాం : సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



రామాయంపేట వార్త మిర్రర్ ఆగస్టు 25

తెలంగాణలో కుల జనగణన చేపట్టడానికి ప్రభుత్వాలు సుముకత చూపకపోవడం విచారకరమని, ఇక తమ లెక్కలు తామే తేలుస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. మెదక్ జిల్లా రామా యం పేట మండలం అక్కన్నపేటలో సగరకుల జనగణన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ 32 అంశాలతో కూడిన సమగ్ర సమాచారంతో సగరకుల జన గణనను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సమగ్ర కుల గణన చేపట్టాలని బీసీ సంఘాలుగా అనేక సంవత్సరాలుగా తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలలలో జనగణన చేపడతామని, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెలుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా మాట నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు పాలకులపై తమకు నమ్మకం పోయిందని ఇక తమ కులం యొక్క జనాభా లెక్కలు సమగ్ర సమాచారంతో తామే సేకరించి ప్రభుత్వము ముందు పెట్టబోతున్నామని ఆయన ప్రకటించారు. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ముందు నివేదిస్తామని తెలిపారు. జనగణనతోపాటు తమ కుల బాంధవులకు సభ్యత్వం ద్వారా రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర కులస్తులు ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేసి సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాలలో వెంటనే సమగ్ర కుల గణన జిల్లా నాయకత్వాలు ప్రారంభించాలని సూచించారు. అక్కన్నపేట సగర సంగం అధ్యక్షులు కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు వేముల వెంకటయ్య సగర, సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, రాష్ట్ర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, జిల్లా అధ్యక్షులు సందుల సాయిలు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ సగర, జిల్లా కోశాధికారి బాలకిషన్ సగర, రాష్ట్ర యువజన సంఘం నాయకులు శ్రీకాంత్ సాగర, పోచయ్య సగర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 25:-శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణమాసం ఆదివారం భక్తజన కోటి సుమారు 25 వేల మంది భక్తులు పాల్గొన్నారని ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ముత్యాలమ్మకు మహిళలు బోనం సమర్పించి చీరలు, కోళ్లు, కొబ్బరికాయ, పసుపు కుంకుమ పూజా ద్రవ్యాలతో అమ్మవారిని కొలుచుకున్నారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నూతన ఆలయ నిర్మాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని దాతలు ముందుకు రావాలని, ఆలయ అభివృద్ధి కి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. శ్రావణమాసం ఇంకా చివరి రెండు వారాలు మాత్రమే ఉన్నదని మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంత భక్తజన కోటి తప్పనిసరిగా అమ్మని కొలసి గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మెరుగు రోశయ్య, మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు, సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, కోల రామస్వామి, కొంక వెంకన్న, లింగంపల్లి శ్రీనివాసు, నక్క శేఖర్, కోల రాంబాబు, గుడిసె దుర్గాప్రసాదు, కోల రవి, కొంకా శ్రీనివాసు, నక్క బిక్షం, పి.శ్రీనివాసు, కోలా శ్రీనివాసు ఔదారపు మురళి, కోల వెంకన్న, పతాని సైదులు, దుండిగల ప్రసాదు, దుండిగల తిరుమల, ఈదయ, బంటు రమేష్, కొంక దుర్గయ్య, నక్క రాము, కోల శివ, నక్క సైదులు పాల్గొన్నారు.



## పోలీసులు, జర్నలిస్టుల మధ్య సోదర బంధం ఉండాలి

విశాఖపట్నం వార్త మిర్రర్

సీఐ హరి నర్సీపట్నం పోలీసులు, జర్నలిస్టుల నడుమ సోదర బంధం ఉండాలని నర్సీపట్నం సీఐ హరి అన్నారు. ఆదివారం గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోలీసులు, జర్నలిస్టుల వృత్తి సవాళ్లు తో కూడుకున్నదని అన్నారు. సమగ్ర సమాచారం, అధికారుల వివరణతో వార్తలు ప్రచురిస్తే ఎవరికీ ఇబ్బందులు ఉండవని అన్నారు. యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు మహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల గట్టిగా పోరాడుతున్న ఏకైక యూనియన్ ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అతి తక్కువ మంది సభ్యులతో ప్రారంభం అయిన ఫెడరేషన్ నేడు జిల్లాలో అతి పెద్ద యూనియన్ గా అవతరించడం అభినందనీయమని, ఇందుకు జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి... రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు కృషి ఎంతో ఉందని అన్నారు. విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ ను బలోపేతం చేయడమే కాకుండా అనేక జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమన్నారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు మాట్లాడుతూ వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లిలో జిల్లా మహాసభలు జరుగుతాయని, జిల్లా కార్యవర్గ ఎన్నికలు కూడా జరుగుతుందని, యూనియన్ బలోపేతానికి కృషి చేద్దామని ఆశక్తి ఉన్నవారు ముందుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు తెలియచేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.... నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాజు, గొలుగొండ ఎస్సై కృష్ణారావు, ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, జీడిగుమ్మల ఎంపీటీసీ అప్పలనాయుడు, సౌజన్యం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కొండలరావు, నర్సీపట్నం జర్నలిస్టులో ఖాదర్ శ్రీధర్, రమణతోపాటు పలు మండలాలకు చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు.



## పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 25 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ బజార్ లో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి సందర్శించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అమ్మవారి దివ్వెనలు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజీ ఎంపీపీ జాని యాదవ్, సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక విద్య మాతృభాష లో నే సాగాలి...నరవ ప్రకాశ రావు

విశాఖపట్నం వార్త మిర్రర ప్రాథమిక విద్య మాతృ బాషా లో నే సాగాలి .అనే అంశం పై ఎ.పి రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరమ్ సంస్థ ఆధ్వర్యం లో డాక్టర్ ఎల్ బి కాలేజీ ప్రాంగణం లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాలు లో.ప్రజాబీ ప్రాయం కోసం సదస్సు రాష్ట్ర కన్వీనర్ నరవ ప్రకాశ రావు అధ్యక్ష తన జరిగింది ఈసదస్సు.లో నగరానికి చెందిన విద్యావేత్తలు ..బాషాబీ మానులు సామాజీ క కార్యకర్తలు పాల్గొన్నారు తొలుత నరవ ప్రకాశ రావు సదస్సును ప్రారంభిస్తూ కొత్త గా వచ్చిన ప్రభుత్వం విద్య పై విధాన ప్రకటన చేయవలసి ఉన్న దని విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ప్రాథమిక విద్య మాతృ బాషా లో నే జరగాలని ఉన్న దని తదనుగుణంగా నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ మరియు ఆగస్టు 15న ప్రధాన మంత్రి కూడా ప్రాథమిక విద్య మాత్రుభాష లో నే ఉండాలని అన్నారు అని గురుతు చేశారు మన రాష్ట్రం లో విద్య అంశం పై విధాన ప్రకటన తక్షణం చేయాలని కోరారు వక్తలు తమ అభిప్రాయాలు తెలిపారు 1.విద్యా హక్కు చట్టం ను పూర్తిస్తాయి లో అమలు చేయా లని 2) ప్రాదమిక విద్య ను ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠ శాల లో తప్పని సరిగా మాతృ బాషా లో నే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టా లని 3). నాన్య మైన విద్య ను అందించాలని 4)ప్రాథమిక విద్య లో నైతిక.విలువలు పంపొదించే విదంగా విద్యా విధానం ఉండాలి 5). ఎ.పి ఎడ్యుకేషన్ పాలసీ వెంటనే ప్రకటించాలి

## నా భూమి కాపాడండి.. బాధితురాలు మైలారం సులోచన



వార్త మిర్రర్ శంషాబాద్

నా భూమి కాపాడడంటూ బాధితురాలు తన భూమి ముందు ఆందోళన చేపట్టిన సంఘటన ఆదివారం శంషాబాద్ మండలంలోని మదనపల్లి నుంచి చేస్తుంది . ఆమె మాట్లాడుతూ మదనపల్లి తండా సర్వే నెంబర్ 50/35 లో 2019లో తాను కొంతమంది వ్యక్తుల వద్ద ఈ భూమిని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని సదరు వ్యక్తులు నేను 70 లక్షల రూపాయలు ఇచ్చి అగ్రిమెంట్ చేసుకోగా వ్యక్తులు తనను కాదని మరో వ్యక్తికి ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని తనకు అగ్రిమెంట్ చేయించిన వ్యక్తిని పలుమార్లు సంప్రదించగా పొంతన లేని సమాధానం చెప్పడం జరుగుతుందని సదర వ్యక్తులపై తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి స్థానికుల సహాయంతో తనను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని ఈరోజు భూమి వద్దకు వచ్చి చూడగా భూమిని చదును చేస్తున్న జరుగుతుందని. రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి స్థానికుల సహాయంతో తను చంపేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె పలుమార్లు తమ వ్యక్తులు తను తీవ్ర ఇబ్బందులు పాలు చేసినట్లు ఆమె తెలిపారు



## కష్టజీవుల హక్కుల కోసం పోరాడే నేత వై ఆర్ కె

### ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన తుమ్మల వీరారెడ్డి

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి కార్మికుల, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేత యానాల రాధాకృష్ణారెడ్డి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు .ఆదివారం నల్లగొండ పట్టణంలోని డాన్ బోస్కో వెనుక భాగంలో ఉన్న ఆయన గృహంలో వై ఆర్ కె ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ జీవితం ప్రారంభించి కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాడని ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు సయ్యద్ హాశం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పుచ్చ కాయల నర్సిరెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, బొల్లు రవీంద్ర కుమార్, వై ఆర్ కె రెడ్డి కుమారులు యానాల ప్రభాకర్ రెడ్డి యానాల కరుణాకర్ రెడ్డి, అడ్వకేట్ వెంకట్ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

దేవరకొండ ఆగస్టు 25 వార్త మిర్రర్ :

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ఆదివారం నాడు ఖిల్లా బజార్ లో శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు.దేవాలయ పరిసర ప్రాంతాలు ప్రజలు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా ఉచిత నేత్ర వైద్య శివరాం ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి ఈ సందర్భంగా సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కూడా లయన్స్ క్లబ్ అఫ్ సహస్ర ఆధ్వర్యంలో మెంబర్ అవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, తన వంతుగా లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర తరపున ఎలాంటి సేవా కార్యక్రమాలైనా చేయడానికి ముందు ఉంటానని ఆమే అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర చేస్తున్న సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నిరుపేదలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవడం ద్వారా వారికి అన్ని రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ వైద్య శిబిరం ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర మాజీ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, ఏంజె ఎఫ్ గాజుల రాజేష్, వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ, జెడ్ సి వనం భిక్షమయ్య, డాక్టర్ హరి,వనం శ్రీనివాసులు, మునీసీ రమేష్ పాల్గొన్నారు.



## పట్టా భూముల్లో నిర్మాణాలను కుల గొట్టడం అన్యాయం.. బహదూర్ గూడ గ్రామ రైతులు

బాదురు కూడా గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న పట్టా పొలాల్లో ఉన్న నిర్మాణాలను పూలగొట్టడం అన్యాయమని ఆ గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రైతులు మాట్లాడుతూ కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి పట్టా పొలాల్లో ఉన్న నిర్మాణాలను కులగొట్టే అధికారం ఎవరు ఇచ్చారని అధికారులపై అసహనాన్ని వ్యక్తం చేశారు. నిర్మాణ దశలో అధికారులు లక్షల్లో లంచా లు తీసుకొని ఇప్పుడు. కూలల కొట్టడం అన్యాయమని. దాదాపు 20 శతాబ్దాలుగా గ్రామంలో భూములు గ్రామానికి చెందిన రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడగానే అవి ప్రభుత్వ భూములు అంటూ బోర్లు పెట్టడం విడ్డూరంగా ఉందని. ఇన్ని రోజుల నుండి అధికారులు ఎటు వెళ్లారని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని రైతులు వ్యక్తం చేశారు. మరో మారు తమ గ్రామంలో ఉన్న నిర్మాణం కూల్చివేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులు తమ గ్రామంలో ఎవరు రాకూడదని హెచ్చరించారు




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో హరితాహారం

దేవరకొండ ఆగస్టు 25 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖిల్లా బజార్ లో బజార్లో గల పార్కులో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వార్డ్ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు నేతృత్వంలో ఈ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ కాలుష్యంతో పర్యావరణం దెబ్బతింటుండడంతో పర్యావరణ హితంగానూ దేవరకొండ పట్టణన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు కోరారు.పెరుగుతున్న వాహన రాకపోకలకు దీటుగా పచ్చదనం పర్చుకుంటుండడంతో కాలుష్య తీవ్రత సైతం తగ్గుతూ వస్తోంది. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గింపు, జీరో ఎమిషన్, పరిశ్రమలకు నిలయంగా ఉన్న జీరో డిశ్చార్జ్ వంటి వినూత్న కార్యకలాపాలతో పారిశ్రామిక కాలుష్య తీవ్రతను తగ్గించేలా క్షీణించిన అడవులను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు అందరు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ మాజీ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి ట్రెజరర్ మధుబాల ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ సిరందాసు సుదర్శన్ పొన్నబోయిన సైదులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న ఈవీ స్టేషన్ సెటప్‌లు.. బెంగుళూరు ఎయిర్‌పోర్ట్ దగ్గరలో నయా ఈవీ స్టేషన్

ప్రపంచవ్యాప్తంగా ఈవీ రంగంలో వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా స్కూటర్లు, బైక్‌లతో పాటు కార్లు కూడా కొనుగోలు చేయడానికి ప్రజలు బాగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా పెరుగుతున్న పెట్రోల్ ఖర్చుల నేపథ్యంలో నిర్వహణ వ్యయం తగ్గించుకోవడానికి ఈవీ బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ చార్జింగ్ స్టేషన్ల సెటప్‌లు కూడా పెరుగుతున్నారు. తాజాగా బెంగళూరు విద్యుత్ సరఫరా కంపెనీ బెస్కామ్ సెకండ్ లైఫ్ బ్యాటరీలను సోలార్ ఎనర్జీ స్టోర్ చేసుకునేందుకు ఉపయోగిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఈవీ రంగంలో వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా స్కూటర్లు, బైక్‌లతో పాటు కార్లు కూడా కొనుగోలు చేయడానికి ప్రజలు బాగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా పెరుగుతున్న పెట్రోల్ ఖర్చుల నేపథ్యంలో నిర్వహణ వ్యయం తగ్గించుకోవడానికి ఈవీ బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ చార్జింగ్ స్టేషన్ల సెటప్‌లు కూడా పెరుగుతున్నారు.